

https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ | సంపుటి : 09 | సంచిక : 166 | జీలు : 4 | వెల: రూ : 2 | గురువారం, 22 ఆగస్టు 2024

# సర్పంచ్ ఎన్నికలపై కీలక అప్డేట్..




## షెడ్యూల్ విడుదల.. పూర్తి వివరాలివే..!

**అగ్రనేత** న్యూస్ : తెలంగాణలో మరో ఎన్నికల సంబురం షురూ కానుంది. ఈసారి గ్రామాల్లో ఎన్నికల పండుగ గట్టిగానే జరగనుంది. ఇప్పటికే సర్పంచులు పదవీకాలం పూర్తవగా. పంచాయతీ ఎన్నికల కోసం ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. ఇప్పటికే పలు సందర్భాల్లో సీఎం రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రస్తావించగా. రైతు రుణమాఫీ పూర్తయిన వెంటనే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే. అధికారులు కార్యాచరణ షురూ చేశారు. ఈ నేపథ్యంలో బుధావారం రోజున పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల వారీగా ఓటరు జాబితాల తయారీ, ప్రచురణపై అధికారులతో చర్చించారు. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం(ఆగస్టు 21న) షెడ్యూల్ విడుదల చేసింది. అసెంబ్లీ ఓటరు లిస్టుల ఆధారంగా రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా ఓటరు జాబితాల తయారీ, ప్రచురణ కోసం.. షెడ్యూల్ విడుదల చేయనున్నారు.

# ఎంపాక్స్ కొవిడ్ కాదు..

## అరికట్టడంలో ప్రపంచవ్యాప్త ప్రయత్నాలు కీలకమన్న డబ్లు ఎచ్ వో

### నియంత్రణ సాధ్యమేనన్న డబ్ల్యూహెచ్‌వో

బెర్లిన్, ఆగస్టు 20: ఎంపాక్స్ కొత్త కొవిడ్ కాదని, దాని వ్యాప్తిని అరికట్టడంలో ప్రపంచవ్యాప్త ప్రయత్నాలు కీలకమని డబ్ల్యూహెచ్‌వో యూరప్ ప్రాంతీయ సంచాలకులు హన్స్ క్లుగె మంగళవారం తెలిపారు. ఎంపాక్స్‌ను ఎదుర్కోవడం, నిర్మూలించడంలో నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యాధిని ప్రపంచం ఎలా ఎదుర్కొంటుందనేది భవిష్యత్తులో ప్రజారోగ్య రక్షణకు కీలక పరీక్ష లాంటిదని హెచ్చరించారు. ప్రపంచదేశాలను కలవరపరుస్తున్న మంకీపాక్స్ (ఎంపాక్స్) వ్యాధికి టీకాను అభివృద్ధి చేసే పనిలో నిమగ్నమైనట్టు సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈవో అదర్ పూనావాలా మంగళవారం వెల్లడించారు. ఏడాదిలోగా దీనిపై సానుకూల ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నట్టు తెలిపింది. కాగా, ఇటీవల కాలంలో ఈ వ్యాధి ముఖ్యంగా ఆఫ్రికా దేశాలలోవిజృంభిస్తుండటంతో డబ్ల్యూహెచ్‌వో దీనిని ప్రపంచ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది.

# ప్రాసెస్ ఒకే.. ఫలితాలు ప్రకటించవద్దు..




హర్యానాలో ఉద్యోగ నియమాకాలపై ఈసీ ఆదేశాలు హర్యానా లో ఉద్యోగ నియామకాల కోసం కొనసాగుతున్న ప్రక్రియకు సంబంధించిన ఫలితాలను ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎట్టి పరిస్థితుల్లో ప్రకటించవద్దని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. అయితే నియామక ప్రాసెస్‌ను మాత్రం కొనసాగించవచ్చని పేర్కొంది. కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం ఈ ఆదేశాలు ఇచ్చింది. హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, అయినా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ హర్యానా సర్కారు ఉద్యోగ నియామకాలు చేపడుతోందని జైరామ్ రమేశ్ ఈసీకి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం హర్యానాలో పోలీస్ డిపార్టుమెంట్ ద్వారా 5,600 కానిస్టేబుల్ ఉద్యోగాలు, హర్యానా స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ ద్వారా 76 టీజీటీ, పీటీఐ ఉద్యోగాలు, హర్యానా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా వివిధ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు నియామక ప్రక్రియ కొనసాగుతున్నది.అయితే ఆయా ఉద్యోగాల నియామకం కోసం ప్రక్రియను కొనసాగించడం ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు రాదని, అయితే ఫలితాలు ప్రకటించడం మాత్రం ఎన్నికల నియమావళి ఉల్లంఘన అవుతుందని, కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఉద్యోగ నియామక ఫలితాలను ప్రకటించవద్దని ఈసీ ఆదేశించింది.

# ఢిల్లీకి నారా లోకేష్..


## హడావిడిగా వెళ్తున్న ఏపీ మంత్రి, కారణం ఏంటంటే!




ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారు.. ఆయన సాయంత్రం పలువురు ఎన్డీఏ కీలక నేతలతో సమావేశంకానున్నారు. టీడీపీ ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే.. అయితే లోకేష్ ఈ భేటీలో పలు రాజకీయ అంశాలపై కేంద్ర పెద్దలతో చర్చించబోతున్నట్లు తెలుస్తోంది. నారా లోకేష్ రాత్రికి అక్కడే బసచేసి.. గురువారం ఢిల్లీ నుంచి బయల్దేరి తిరిగి అమరావతికి రానున్నారు. మంత్రి లోకేష్ ఉన్నట్టుండి ఢిల్లీకి వెళ్లడం.. అక్కడ కేంద్ర పెద్దల్ని కలవనుండటం ఆసక్తికరంగా మారింది. లోకేష్ ఢిల్లీ పర్యటనపై అందరిలో ఆసక్తి మొదలైంది.ఇకపై లోకేష్ రాజకీయాంగా మరింత ఫోకస్ పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో కేంద్ర పెద్దలతో టచ్‌లో ఉండాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వ హయంలో చంద్రబాబును అరెస్ట్ చేసిన సమయంలో లోకేష్ ఢిల్లీలో చాలారోజులు ఉన్నారు. అక్కడ న్యాయవాదులతో మాట్లాడటంతో పాటుగా కేంద్ర పెద్దల్ని కూడా కలిశారు. ఆ తర్వాత పెద్దగా ఢిల్లీ వైపు వెళ్లింది లేదు.. ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హస్తినకు వెళ్లారు. అక్కడ కేంద్ర పెద్దల్ని కలుస్తున్నారు. అయితే లోకేష్ పర్యటనకు రాజకీయ ప్రాధాన్యత లేదని.. ఏపీకి సంబంధించిన అంశాలపై కేంద్ర పెద్దల్ని కలుస్తున్నట్లు తెలుస్తోంది.ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో వరుసగా ఢిల్లీకి వెళ్లారు. అక్కడ ప్రధాని మోదీ, కేంద్రమంత్రుల్ని కలుస్తున్నారు. ఏపీకి సంబంధించిన అంశాలు, విభజన సమస్యలు, పెండింగ్ అంశాలపై చర్చిస్తున్నారు. అమరావతి, పోలవరం, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు వంటి అంశాలపైనే ఫోకస్ పెట్టారు. గత వారమే చంద్రబాబు ఢిల్లీకి వెళ్లొచ్చారు.. కొద్దిరోజులకే లోకేష్ కూడా హస్తిన పర్యటనకు వెళ్లడం ఆసక్తికరంగా మారింది. నారా లోకేష్ బిజీగా ఉంటున్నారు.. ఓవైపు మంత్రిగా బాధ్యతలు చూస్తూనే.. మరోవైపు ప్రజాదర్బార్ పేరుతో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు. ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకుంటూ.. వీలైనంత త్వరగా ఆ సమస్యల్ని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

# ఏపీలో పేదలకు గుడ్ న్యూస్

## చెప్పిన ఎన్డీఏ సర్కార్




**అగ్రనేత** న్యూస్ : వంద రోజుల్లో లక్షా 20వేల ఇళ్ల నిర్మాణమే లక్ష్యమన్నారు మంత్రి కొలుసు పార్థసారథి. రాబోయే రోజుల్లో మొత్తంగా 7 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమైందని తెలిపారు. గృహనిర్మాణ శాఖపై సమీక్షించిన ఆయన.. గత ప్రభుత్వం సాధ్యాసాధ్యాలు పరిశీలించకుండా భూములు తీసుకుందన్నారు. రాజకీయ కక్షపూరిత ఆలోచనలు కారణంగా ఇళ్ల లబ్ధిదారులు ఇబ్బందిపడ్డారన్నారు. 2014-2019 గృహ నిర్మాణాలపై కొన్ని ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని.. వాటికి కూడా డబ్బు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు పార్థసారథి. గత ప్రభుత్వంలో గృహనిర్మాణాలను వ్యాపార ధోరణిలో చూశారని విమర్శించారాయన. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఇళ్ల నిర్మాణాలను క్వాలిటీ చెక్ చేస్తామన్నారు మంత్రి పార్థసారథి. లబ్ధిదారులను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదని.. అయితే రుణం తీసుకుని ఇల్లు నిర్మాణం చేపట్టని వారు భవిష్యత్తులో ఇబ్బందిపడతారన్నారు. ఏపీలో కొత్త ఇల్లు నిర్మించుకునే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ. 4 లక్షలు ఆర్థిక సాయం అందించనున్నాయి. దీంతో పాటు ఉపాధి హామీ పథకం కింద అదనంగా రూ. 30 వేలు సైతం చెల్లిస్తారు. కాగా గృహ నిర్మాణాల్లో మట్టి కోసం కొత్త విధానం ఆలోచించినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మట్టికి బదులుగా ఫ్లై యాష్‌ను ఉపయోగించే విధంగా ఆలోచన చేస్తున్నామన్నారు. మంత్రి పార్థసారథి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చింది వైసీపీ. తమ హయాంలో కోట్లాది రూపాయల భూముల్ని పేదలకు పంచామన్నారు ఆ పార్టీ నేత కాకాణి గోవర్ధన్. ఎన్నికల సమయంలో ఇళ్ల నిర్మాణానికి నాలుగు లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి.. ఇప్పుడు లక్షన్నర మాత్రమే ఇస్తాననడం సరికాదన్నారాయన. గత ప్రభుత్వం వరదలొచ్చే ప్రాంతాల్లో పేదలకు ఇళ్లు కేటాయించిందని అధికార టీడీపీ విమర్శిస్తుంటే.. వైసీపీ మాత్రం తమ నిర్ణయాలతో ప్రజల జీవన విధానంలో మార్పు వచ్చిందంటోంది. మొత్తానికి పేదలకు ఇళ్ల కేటాయింపుపై రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.

## లాప్రోస్కోపీ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




నాచారం, ఆగస్టు 21( **అగ్రనేత** ): నాచారం డివిజన్, హెచ్ఎంటి నగర్ లో డాక్టర్ సుధగాని శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ సుధగాని అలకానంద లు కొత్తగా ప్రారంభిస్తున్న శ్రీ సత్య ల్యాప్రోస్కోపి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ , బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య లాప్రోస్కోపీ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎంపీఆర్

నాచారం, ఆగస్టు 21 (**అగ్రనేత** ):శ్రీ సత్య లాప్రోస్కోపీ హాస్పిటల్ ను తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ గారి తో కలిసి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. హెచ్ ఏం టీ మెయిన్ రోడ్డు స్నేహపూరి కాలనీ లో శ్రీ సత్య లాప్రోస్కోపీ హాస్పిటల్ ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీఆర్ ,నుతి శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి క్లినిక్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో నాచారం డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ ,మహంకాళి దేవాలయం ఛైర్మెన్ కృష్ణ రెడ్డి,వీవీ రాజు ,రాజి రెడ్డి ,మామిడాల రాజి రెడ్డి ,హెచ్ ఆర్ మోహన్ ,రామ్ రెడ్డి ,మహేష్ యాదవ్ ,నుతిలకంటి రాజు ,టోనీ ఫ్రాన్సీస్ ,రమేష్ గౌడ్ ,అశ్వద్ధామా రెడ్డి ,బండారి రఘు ,కృష్ణ యాదవ్ ,సేవాదళ్ వెంకటేష్ ,గాధం క్రాంతి ప్రేమ్ కుమార్ గౌడ్ ,శ్రీనివాస్ రెడ్డి ,జాఫర్ ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ నిబంధనలపై

### అవగాహన కలిగి ఉండాలి:ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి




ఉప్పల్, ఆగస్టు 21 (**అగ్రనేత** ):విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన ఏర్పరుచుకోవాలని ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి సూచించారు. బుధవారం రామంతపూర్



చైతన్య స్కూల్ లో 9,10వ తరగతుల విద్యార్థినీ, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ మైనర్ బాలికలు, బాలురు వాహనాలను నడుపవద్దని తెలిపారు. వారి తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇస్తే వారిపై చట్టప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపవద్దని, ద్విచక్ర వాహనాలను హెల్మెట్ లేకుండా, కారును సీట్ బెల్టు లేకుండా నడవపద్దని సూచించారు. అతి వేగంతో వాహనం నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదా లకు గురయ్యే అవకాశం ఉందన్నారు. నేటి సమాజంలో పెరుగుతున్న ఆధుని కతతోపాటు సైబర్ క్రైంలు, మోసాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ సి.ఐ. సూర్య నాయక్, ఎస్సై ఉదయ భాస్కర్ , చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం పై

## అధికారులపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆగ్రహం




ఈరోజు చేసిన ఫిర్యాదులన్నీ పరిష్కరించాలని నాచారంలో డీసిల్టింగ్



నాచారం, ఆగస్టు 21 (**అగ్రనేత** ):నాచారం డివిజన్ లో చిన్న వర్షానికి సైతం పలు ప్రాంతాలలో వర్షపు నీళ్ళు నిలిచి ఉండడంతో ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి బుధవారం ఇంజనీరింగ్, జలమండలి అధికారులతో కలిసి నాచారం లో పర్యటించారు. ముఖ్యంగా మ్యాన్ హెూల్ లో నెలకొన్న సిల్ట్ తొలగించకపోవడం వల్ల చిన్న వర్షానికి సైతం ఎక్కడికక్కడ నీళ్లు నిలిచిపోతున్నాయని ప్రత్యక్షంగా అధికారుల ముందే మ్యాన్ హెూల్ పైకప్పులు తొలగించి చూపించడం జరిగింది. మ్యాన్ హెూల్స్ లో పూర్తిగా సిల్టు నిండి ఉంటే వర్షపు నీళ్ళు మురుగునీళ్లు ఎట్లా వెళ్తాయని అధికారులను ఎమ్మెల్యే నిలదీశారు . అలాగే ఇందిరానగర్ లో ఉన్న ట్రంక్ లైన్ ఏర్పాటు చేసి సుమారు ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు డిసిల్టింగ్ చేయదంలేదని డివిజన్ కార్పొరేటర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఇంజనీరింగ్అధికారులను , ఎస్ టి పి అధికారులను, జలమండలి అధికారులను ట్రంక్ లైన్ మెయింటెనెన్స్ ఎవరు చూస్తున్నారని అడగగా మేము కాదంటే మేము అంటూ జలమండలి వారిని, ఇంజనీరింగ్ వాళ్లని ఎస్ టి పి అధికారులు కూడా తేల్చి చెప్పడంతో ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అధికారులని జలమండలి అధికారుల సం–యంతో ట్రంక్ లైన్ లోని మ్యాన్ హెూల్ టు మ్యాన్ హెూల్ సిల్ట్ తొలగింపు పనులు చేపట్టాలని ఆదేశించారు. మరో వారంలో పనులు పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని అలాగే ట్రంక్ లైన్ లోని సిల్ట్ తొలగించాలని వారం తర్వాత మళ్లీ వచ్చి చూస్తానని ఎమ్మెల్యే తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి, జలమండలి జిఎం సంతోష్, డీజీమ్ సతీష్, ఇంజనీరింగ్ యీ ఈ. ఈ.హరిలాల్ డి. ఈ.రూప ఇన్చార్జ్ ఏ. ఈ.స్రవంతి శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ ఎంటమాలజీ ఏఈ రం–పేష్, స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన వారికి పూర్తి పరిహారం చెల్లించండి




**-ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కోరిన యజమానులు**
**-వెంటనే చెల్లించాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సూచించిన నరేందర్‌రెడ్డి**

**ఉప్పల్, ఆగస్టు 21( అగ్రనేత ):** ఉప్పల్ ప్రధాన రహదారి విస–రణలో భూములు, ఆస్తులు కోల్పోయిన వారికి పూర్తి స్థాయి పరిహారం చెల్లించాలని పలువురు యజమానులు కోరారు. గత ప్రభుత్వం పరిహారం చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రధాన రహదారి అభివృద్ధి, విస్తరణలో భూములు, ఆస్తులు కోల్పోయిన యజమానులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ఇంఛార్జి వేం నరేందర్‌రెడ్డిని కలిసి పరిహారం గురించి వివరించారు. రోడ్డు విస్తరణ, అభివృద్ధికి స్వచ్ఛందంగా భూములను ఇచ్చినట్టుగా తెలిపారు. ఆ సమయంలో జీహెచ్ఎంసీ పరిహారం గజానికి కేవలం రూ.50 వేలు మాత్రమే ఇచ్చారన్నారు. ఆ తర్వాత మిగతా యజమానులకు ఇదే జీహెచ్ఎంసీ గజానికి రూ.65వేల చొప్పున ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఒకే రకమైన ఆస్తులకు రెండు రకాల పరిహారం చెల్లించడంతో తాము తీవ్రంగా నష్టపోయామన్నారు. తమకు కూడా గజానికి రూ.65వేల చొప్పున పరిహారం చెల్లించేలా జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆదేశించాలని కోరారు. వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలికి వేం నరేందర్‌రెడ్డి ఫోన్ చేసి వెంటనే పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భూ య–జమానులు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్, పూజల ప్రభాకర్, తిక్క ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

## మీ భవిష్య త్తు మీ చేతిలోనే

**అగ్రనేత** న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మీ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే మీ కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకోని మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి యువత భవిష్యత్తులో అభ్యున్నతి సాధించాలంటే మత్తు పదార్థాలకు దూరంగా వుండాలి. డ్రగ్స్ ఫ్రీ మెదక్ జిల్లా మనందరి లక్ష్యం. డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమాలు జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి బుధవారం ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా జిల్లా పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ ల పరిదిలో డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమాలను నిరహహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు భాగస్వాములు కావాలని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధని అది చాప కింద నీరులా వ్యాపి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాల కీలకమైనది అన్నారు. మాదక ద్రవ్యాల మహమ్మారని అరికట్టడానికి పోలీసులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని అన్నారు. దీనివల్ల సత్ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే మాదక ద్రవ్యాల సరఫరా,వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే యువత రాబోవు రోజుల్లో మరింత అభ్యున్నతి సాధించాలనుకుంటే మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని యువతను మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మత్తు




పదార్థాల నిర్మూలణ కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా మెదక్ జిల్లా పోలీసుల అధ్వర్యంలో డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు దూరంగా వుండాలని, మత్తు పదార్థాలు వినియోగించిన, విక్రయించిన నేరమవుతుందని, ఇలాంటి చర్యలకు పాల్పడేవారి సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై వుందని, డ్రగ్స్ ఫ్రీ మెదక్ జిల్లా మనందరి లక్ష్యమని అన్నారు. మీ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే మీ కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకోని మత్తుకు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు, మత్తు పదార్థాలను సేవించే వారిని తక్కువ చేసి చూడకుండా వారిని చేరదీసి మత్తు పదార్థాల నుండి దూరం చేసేందుకు మనమందరం ప్రయత్నించాలని తెలిపారు.

## గ్రౌండ్ బెస్ట్ లర్నింగ్ కార్యక్రమంను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ



**అధికారులను ఆదేశించారు**

**అగ్రనేత** న్యూస్ మెదక్ ప్రతి నిధి ఆంజనేయులు: బుధవారం మెదక్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని ఎంపిక చేయబడిన 20 మంది విషయ నిపుణులకు గణితం ,భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, మరియు జీవశాస్త్రం లపై జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాధికారితో కలిసి గ్రౌండ్ బేస్డ్ లర్నింగ్ కార్యక్రమం పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను అర్థవంతంగా నిజజీవితంలో ఉపయోగించుకునే విధంగా తయారు చేయాలని ఆ దిశగా కంటెంట్ రూపొందించాలని వివిధ పాఠశాలల నుండి ఎంపిక చేసిన విషయ నిపుణులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఆరు నుండి పదవ తరగతి వరకు తరగతిల వారీగా పైన తెలిపిన సబ్జెక్టుల వారిగా త–యారు చేయాలని తదుపరి జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో అమలు చేయాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శన మూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మరియు వివిధ పాఠశాల నుండి వచ్చిన విషయ నిపుణులు పాల్గొన్నారు

## గంగపుత్రులను ఆదుకుంటాం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి.



సంగారెడ్డి **అగ్రనేత** న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి లోని మహబూబ్ సాగర్ చెరువులో చేపల మృతితో జీవనోపాధి కోల్పోయిన గంగపుత్రులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మహబూబ్ సాగర్ చెరువు కలుషితంతో కావడంతో చేపలు మృత్యువాత పడడంతో చేపలు పట్టి గంగపుత్రులు నివేర పోయారు చాపలు మరణించడంతో వారికి ఏమి తోచడం లేదని మా బ్రతుకుతెరువు ఎట్లని గంగపుత్రులు జగ్గారెడ్డి గారికి విన్నవించుకున్నారు. సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువులో మృతి చెందిన చాపలను బుధవారం ఆయన పరిశీలించారు నష్టపరిహారం అంచనా రూపొందించాలని అధికారులకు ఆయన సూచించారు. ఎన్నడు లేని విధంగా ఈసారి మహబూబ్ సాగర్ చెరువులో చేపలు చనిపోవడం మృతి చెందడం బాధాకరమని ఆయన తెలిపారు ఈ విషయాన్ని గోప్యంగా పరిశీలించి ఈ చాపలకు మృతికి కారణమైన వారిని త్వరలోనే కనుక్కుంటామని తెలిపారు. గంగపుత్రులకు నష్టం జరగకుండా చూసుకుంటానని ఆయన తెలిపారు.

# జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులకు ఘనంగా సన్మానం

ఆర్మూర్ ఆగస్టు 21 అగ్రనేత ప్రతినిధి లిక్కీ శ్రావణ్ : అంతర్జాతీయ సీనియర్ సిటీజన్స్ దినోత్సవాన్నీ పురస్కరించుకొని పట్టణంలోని సుమారు 13 సీనియర్ సిటిజన్ ఫోరం గౌరవ సభ్యులకు జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేసిన జిజి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన గుజరాతి ఎం జె ఎఫ్ అనంతరం ఫోరమ్ అధ్యక్షులు దొండి.నారాయణ్ వర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో సమాజ అభివృద్ధి కొరకు సీనియర్ సిటీజన్ పాత్ర చాలా పెద్ద ఎత్తున ఉంటుందని వారి అమూల్యమైన అభిప్రాయాలు సమాజ అభివృద్ధికి తీసుకోవాలని వారు సూచించారు. అందులో భాగంగానే ఇట్టి కార్యక్రమంలో జి జి ఫౌండషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి ఎం జె ఎఫ్ లు మాట్లాడుతూ అంతర్జాతీయ సీనియర్ సిటీజన్ దినోత్సవం యుఎస్ లో 1988 లో ఆగస్టు 21 తేదీ నాడు నాటి అమెరికా అధ్యక్షులు రోనాల్డ్ రిగాన్ ఇట్టి దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించడం జరిగిందని అదేవిధంగా సీనియర్ సిటిజన్ హక్కుల న్యాయవాది మాజీ అమెరికా అధ్యక్షులు బెంజిమన్ హరిసన్ జన్మదినాన్ని పురస్కరించుకొని యావత్తు ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 21 నాడు ఇట్టి కార్యక్రమాన్ని జరుపుకుంటారని కొనియాడారు ఇట్టి సన్మానం పొందిన వారిలో ఫోరం అధ్యక్షులు దొండి నారాయణ వర్మ,కార్యదర్శి సి. హెచ్.



గంగాధర్,కోశాధికరి %వీ%.సాయన్న, విశ్రాంతి ఉద్యోగ సంఘ,గౌరవ అధ్యక్షులు రామ్ రెడ్డి,కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి,మల్లరెడ్డి, ముత్యన్న,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, అల్జాపూర్ గంగా మోహన్,ఒడ్డెన్న, లక్ష్మారెడ్డి, సుదర్శన్, ఈనాడు నర్సయ్య,జిందం నరహరి,నర్సింలూ, రోటరీ క్లబ్ ఆఫ్ ఆదర్శ్ మాజీ అధ్యక్షులు డిజె దయానంద్, ఫౌండషన్ ప్రతినిధులు బేల్దారి శ్రీనివాస్, జెస్సు ఆనంద్, కాశీనాథ్, సునీల్, బొచ్కర్ వేణు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ : ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థి ఉన్నత చదువుల కోసం 10,000/- సహాయం అందించారు

సూర్యాపేట టౌన్, ఆగస్టు 21 ( అగ్రనేత న్యూస్) : సూర్యాపేట జిల్లా కేంద్రం లోని విద్యానగర్ నందు 45 వ వార్డులో నివాసం వుంటున్న పిల్లలమర్రి రేణుక శ్రీనివాస్ ల కుమారుడు అవినాష్ హైదరాబాద్ నాగోల్ లోని శ్రేయాస్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు బిటెక్ మొదటి సంవత్సరం చదవడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. వారు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ ను కలిసి తమ కుమారుడు అవినాష్ ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వార్డులో ప్రజలకు ఎల్లవేళలా అండగా వుంటూ తన వంతు సహాయం చేస్తున్న గండూరి క్రపాకర్ తనవంతు సహాయంగా 10,000/- లను విద్యార్థి తల్లిదండ్రులు పిల్లలమర్రి రేణుక శ్రీనివాస్ దంపతులకు అందజేశారు. వార్డులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో వుంటూ అవసరమున్న వారికి సహాయం అందించే మంచి మనసున్న వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులకు వార్డు ప్రముఖులు ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా అభినందనలు తెలిపారు.




# జడ్జికి అభినందలు తెలిపిన లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్



ఆర్మూర్ ఆగస్టు 21 అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్: నిజామాబాద్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గా బాధ్యతలు స్వీకరించిన వడ్డి హరి కుమార్ ను కలిసి అభినందలు తెలిపిన జిల్లా న్యాయసేవ అధికార సంస్థ లా ఆపిసర్స్.నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ ,చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉదయ కృష్ణ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ప్రమోద్, శుభం జూనియర్ సివిల్ జడ్జి హరి కుమార్ ను జిల్లాకోర్టు ప్రాంగణంలోని ఆయన ఛాంబర్ లో కలిసి పూల మొక్క ను అందజేశారు.

# గణేశ ఉత్సవాలు సజావుగా సాగేలా భారీ బందోబస్తు.

## నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్





గణేష్ ఉత్సవాల బందోబస్తుపై అధికారులతో రాచకొండ సీపీ సమన్వయ సమావేశం త్వరలో ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ శ్రీ సుధీర్ బాబు, ఐపీఎస్., రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఎసిపిలు మరియు ఇతర అధికారులతో నెరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో ఈరోజు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీసు అధికారులకు కమిషనర్ గారు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుపుకొనే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన వినాయక చవితి వేడుకలు ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడా అవాంఛిత సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతవరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, అధికారులు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రానున్న గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్యశాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు.నిమజ్జనానికి వచ్చే వారితో మర్యాదగా ఉండాలని, శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సీపీ గారు సూచించారు. ఇన్ స్పెక్టర్లు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. డయల్ 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలని, సీసీటీవీలను విస్తృతంగా వినియోగించాలని, విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. మండపాల్లో డిజె ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. గణేష్ మండపంలో రోజంతా కనీసం ఇద్దరు వాలంటీర్లు తప్పనిసరిగా ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని, భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల్లో షార్ట్ సర్క్యూట్ జరగకుండా మంచి నాణ్యతగల వైర్లను ఉపయోగించేలా చొరవ తీసుకొవాలని, గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, సరఫరాలో అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొవాలని ఆదేశించారు.ప్రతి గణేష్ మండపం దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీస్ ఉన్నతాధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారని తెలిపారు. వినాయక మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు. ప్రజలు గణేశ్ ఉత్సవాలను ఘనంగా, శాంతియుతంగా జరుపుకోవాలని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వదంతులను ప్రజలు నమ్మవద్దన్నారు. సోషల్ మీడియా తప్పుడు పోస్టులపై నిఘా ఉంచామని, తప్పుడు వదంతులు వ్యాప్తిచేసే వారిమీద చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమ్మర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా %+ఎవీజ% అధికారుల సమన్వయంతో ముందుగానే చెరువులు, ఇతర నిమజ్జన నీటి కుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లను, బారికేడ్లను నిర్మించాలని, మంచి నీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. ప్రజలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతు పనులు, శానిటైజేషన్ పనులను చేపట్టాలన్నారు. గణేష్ వేడుకలను నిర్విఘ్నంగా, ఘనంగా, గౌరవప్రదంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. భద్రతాపరంగా పోలీసులు పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉన్నారన్నారు ఈ సమావేశంలో డిసిపి మల్కాజిగిరి పద్మజ ఐపిఎస్, డిసిపి ఎల్ బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపిఎస్, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్బి కరుణాకర్, డిసిపి క్రైం అరవింద్ బాబు, ఎస్వోటీ డిసిపిలు రమణ రెడ్డి, మురళీధర్, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ జమీరుద్దీన్ కి ఘనంగా సన్మానం

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఎన్నికైన సయ్యద్ జమీరుద్దీన్ కు తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జహీరాబాద్ లో ఉన్న ప్రెస్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో ప్రెస్ క్లబ్ జహీరాబాద్ అధ్యక్షుడు సయ్యద్ జమీరొద్దీన్ కి ఘనంగా సన్మానించిన సీనియర్ విలేకరులు ఈ సందర్భంగా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ కరీం మాట్లాడుతూ జహీరాబాద్లో ఇప్పటివరకు ఉర్దూ ప్రెస్ క్లబ్ లేకుండే ఇప్పుడు తెలంగాణ గుర్తు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ యొక్క ఆధ్వర్యంలో జహీరాబాద్ లో ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్ష పదవిని ప్రకటించడం హర్షణీయం అదే విధంగా జహీరాబాద్ లో విలేకరులకు ఉన్న సమస్యలపై పోరాటం చేసి ఎన్నో ఫలితాలు సాధించిన యూనియన్ మనది అని పేర్కొన్నారు ఇందులో భాగంగా నూతనంగా ఎన్నుకోబడిన జహీరాబాద్ ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ నాపై నమ్మకం పెట్టుకుంటూ అందరు విలేకరులు కలిసి ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా నన్ను ప్రకటించడం సంతోషకరమైన విషయం నాపై నమ్మకం పెట్టుకొని నాకు ఇచ్చిన ఈ బాధ్యతను ఎల్లప్పుడూ అన్ని విధాలుగా విలేకరుల



పట్ల ఉన్న సమస్యలపై నిస్వార్ధంగా పరిష్కారం వైపు పోరాటం చేయడానికి ఎప్పటికీ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో %ఖఔజేఖ% తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ షేక్ అయ్యో అడ్వకేట్, గౌసొద్దిమ్ నిజామి, సుజావుద్దీన్, వసిం గౌరీ, మహమ్మద్ అల్లావుద్దీన్, మొహమ్మద్ సలీం, మహమ్మద్ రియాజ్, మొహమ్మద్ సలవుద్దీన్, మహమ్మద్ రోషన్ , మహమ్మద్ నయిం, మహమ్మద్ నవీద్, మహా రుద్రయ్య స్వామి, మహేష్, మహమ్మద్ ముబీన్ , తదితరులు పాల్గొన్నారు.



# సూర్యగిరి ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ప్రముఖులు

ఎల్బీనగర్ ఆగస్టు 21 అగ్రనేత న్యూస్: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రవిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయం బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలకు మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్ తదితరులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాలకు వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కరించండి కార్పొరేటర్ ప్రేమ్ కుమార్




అగ్రనేత రిపోర్టర్ మల్కాజ్గిరి: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలో బీ జె ఆర్ నగర్ లోపకార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్,అధికారులతో కలిసిపరిశీలించారు కాలని వాసులు వర్షానికి డ్రేనేజి ఓవర్ ఫ్లో అవుతుందని సమస్య పరిష్కరించాలని కోరారు మంచినీరు కలుషితమవుతుందని సమస్య పరిష్కరించాలని కోరారు రోడ్డు గుంతల మయమైందని కొత్త రోడ్డు వేయాలని అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది జరిగింది ఈ కార్యక్రమంలోఏఈ శ్రీకాంత్, జలమండలి మేనేజర్ నవీన్ వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, బాబు కిషోర్ సంతోష్ జంగరాజు డప్పు సాయి రంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ పటిష్టతకు చర్యలు తీసుకోవాలి

**-డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. శంతన్**




ఆర్మూర్ ఆగస్టు 21 అగ్రనేత ప్రతినిధి లిక్కీ శ్రావణ్: ప్రభుత్వ విద్యా రంగంలో మౌలిక సమస్యలు పరిష్కరించి విద్యారంగ పటిష్టతకు చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. శంతన్ డిమాండ్ చేశారు. మోర్తాడ్ ఏర్గట్ల మండలాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు పాఠశాలలను పర్యటించి సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు వెంటనే స్థానిక జిల్లాలకు బదిలీ చేసి న్యాయం చేయాలని, పిఆర్సి జూలై 2023 తో గడువు ముగిసినందున వెంటనే




రిపోర్టులు తెప్పించుకొని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను ప్రకటించాలని, బదిలీలు పొందిన ఉపాధ్యాయుల ను సబ్టిట్యూట్ తో సంబంధం లేకుండా విడుదల చేయాలని, మరియు గత పదోన్నతులలో జరిగిన అక్రమాలపై విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని అన్యాయానికి గురైన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా, జిల్లా అధ్యక్షులు ఎం బాలయ్య మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బిల్లులు అన్నింటిని చెల్లింపులు జరపాలని, 398/వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్ల సర్వీసును గుర్తించి ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని మరియు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న మొదటి మూడు తరగతులను అంగన్వాడీలో విలీనం చేయాలని ప్రతిపాదనలు విరమించుకోవాలని, గెజిటెడ్ హెడ్మాస్టర్ పదోన్నతులు నిర్వహించాలని, గత రెండు దశాబ్దాలుగా పర్యవేక్షణ అధికారుల పోస్టులను నియమించకపోవడం వల్ల విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని తక్షణమే ఎంఈఓ తో పాటు డిప్యూటీ డివో పోస్టులను భర్తీ చేయాలని తద్వారా విద్యారంగ ప్రతిష్టతకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పి.దాసు,రాసరి పెంటన్న షేక్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం

**-బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ గడ్డం చిన్నారెడ్డి**

ఆర్మూర్ ఆగస్టు 21 అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకుఆర్మూర్ నియోజకవర్గంలోని అన్ని మండల హెడ్ క్వార్టర్స్ లో... ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రైతు రుణమాఫీ ప్రక్రియ.. ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వం దిగివచ్చేలా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు... ఉంటాయి కాబట్టి టిఆర్ఎస్ పార్టీ శ్రేణులురైతులు పెద్ద ఎత్తున మండల హెడ్ క్వార్టర్స్ లో పాల్గొని ధర్నాని విజయవంతం చేయగలరు... అని బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ గడ్డం చిన్నారెడ్డి తెలియజేయడం జరిగింది

# సోమ వెంకటేశ్వర్లు కు అండగా నిలిచిన మీలా వంశి

దాతల సహకారంతో సేకరించిన 50,000/-ఆర్థిక సహాయం అందించినది ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశి

సూర్యాపేట టౌన్, ఆగస్టు 21 (అగ్రనేత న్యూస్) :రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి స్థానిక ఎంజి రోడ్ సంపత్ కుమార్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న నిరుపేద ఆర్యవైశ్యులు సోమ వెంకటేశ్వర్లుకు ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మీలా వంశి ఆధ్వర్యంలో దాతల సహకారంతో విరాళాలు సేకరించి 50,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. సమోసాలు, పండ్లు అమ్ముతూ జీవనం సాగిస్తున్న సోమ వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడిన సంఘటనలో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ఆర్యవైశ్య ప్రముఖులకు ధన్యవాదములు తెలిపారు. ఎంజి రోడ్ లోని సంపత్ కుమార్ హాస్పిటల్ నందు సోమ వెంకటేశ్వర్లు అడ్మిట్ కాగా డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో మోకాలి కింద సర్జరీ చేశారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సోమ వెంకటేశ్వర్లు కు ఆర్థిక సహాయం చేయవలసిందిగా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశిని కోరగా, ఆర్యవైశ్యుల నుండి 50,000/- విరాళాలు సేకరించి బుధవారం నాడు సాయంత్రం సంపత్ కుమార్ హాస్పిటల్ కు వెళ్లి సోమ



వెంకటేశ్వర్లు కు అందజేశారు. ఈ సందర్భంగా మీలా వంశి మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన సోమ వెంకటేశ్వర్లు కు ఆపరేషన్ జరిగిన విషయం చెప్పగానే స్పందించి ఆర్థిక సహాయం అందించిన ఆర్యవైశ్య ప్రముఖులకు ధన్యవాదములు తెలిపారు. వారి కుటుంబానికి దాతల సహకారంతో బియ్యం కూడ అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, వాసవి క్లబ్ క్యాబినెట్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య, బెజగం ఫణికుమార్, బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి లో వైభవం ఏసీ బ్యాంకట్ హాల్ ప్రారంభం



లాంఛనంగా ప్రారంభించిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

శంకర్పల్లి అగ్రనేత న్యూస్:శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సంగారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వైభవం ఏసి బ్యాంకట్ హాల్ ను బుధవారం చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్సీ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ బ్యాంకట్ హాలు ను పుర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. బ్యాంకట్ హాలు యజమానులు పురం గోపికృష్ణ, ముత్తంగి రాజశేఖర్ లను ఎంపీ, ఎమ్మెల్సీ అభినందించారు. హాలు యజమానులు ఎంపీ, ఎమ్మెల్సీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం, మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు రాజేశ్వర్, కుటుంబ సభ్యులు పురం లక్ష్మీనారాయణ, మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్, పురం రామకృష్ణ, పురం వంశీకృష్ణ, కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం భవనానికి భూమి పూజ.

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి మండలం ఇస్మాల్కంపేట గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనానికి ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణానికి సంఘం నుంచి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అలాగే ముదిరాజులందరూ ఏకదాటిపై ఉండి గవర్నమెంట్ నుంచి వచ్చే పనులను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు అందరికీ బోనాలు కట్టిస్తున్నారు మనకు కూడా గవర్నమెంట్ అధికారులు భవనాలు కట్టిస్తారని ఆయన తెలిపారు. ముదిరాజ్ అందరూ ఏకదాటిపై ఉంటే ప్రతి ఒక్క పని చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు పిట్టల రమేష్ మండల కన్వీనర్ యాదగిరి, మాజీ సర్పంచ్ బక్క బలరాం, నాయకులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు రైతుల ధర్నా



సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారతీయ కిసాన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి త్రిముకపూర్లో రైతులను తికమక పెట్టే యువచరంలో ఉన్నారని ఆయన తెలిపారు. రుణమాఫీ కాకుండానే అందరికీ రు-ణమాఫీ అయిందని చెప్పడంతో రైతులందరూ బ్యాంకులకు వెళ్లి చూసినట్లయితే రుణమాఫీ కాలేదు. దీని పర్యవసానం ఏందీ అని అడగ్గా బ్యాంకు వారు మీ పేరు లేదు రుణమాఫీ కాలేదని చెప్పడం విడ్డూరకరమని రైతులు తెలిపారు. ఎన్నికల ముందు రైతులందరికీ రుణమాఫీ అని చెప్పి అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని మంత్రులందరు చెబుతున్న అర్హులు ఎవరు కాని వారు ఎవరు రైతులే కాబట్టి రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఆయన కోరారు. ధర్నాలు పాల్గొన్నటువంటి కార్యదర్శి, రామకృష్ణ నాయకులు మొగులయ్య, లక్ష్మి కాంత్ రెడ్డి, మల్లేశం రైతు సంఘాల నాయకులు అందరూ పాల్గొన్నారు అందులో రైతులందరూ కూడా పాల్గొన్నారు

# తక్షణమే వార్డు అభివృద్ధిపై దృష్టి సారించాలి



లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం

తూప్రాన్ అగ్రనేత న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ బొంది అరుణ వెంకట్ గౌడ్ బుధవారం రోజున తన వార్డులోని పలు సమస్యల గురించి కమిషనర్ కు వినతి పత్రాన్ని అందచేసినారు. ముఖ్యంగా 11వ వార్డును సందర్శించిన మున్సిపల్ కమిషనర్ ను పన్నులు వసూలు చేయుటకు చూపించే శ్రద్ధ అభివృద్ధిపై ఎందుకు చూపించడం లేదని గ్రమస్తులకి తెలుపాలని వార్డు ప్రజలకు తెలుపాలని హెచ్చరించారు. శానిటేషన్ ద్వారా పరిశుభ్రంగా ఉంచే సఫాయి కార్మికులు ఇంతకుముందు చురుకుగా శానిటేషన్ కార్యక్రమాలు చేసేవారు కానీ నేడు దానికి విరుద్ధంగా ఒకరు లేక ఇద్దరితో సూచి శుభ్రత కార్యక్రమాలు చేయడం ద్వారా పలు వీధులలో ఎక్కడ చేత అక్కడే ఉండిపోవడం జరుగుతుందని చెత్త సేకరించే వాహనం ఇదివరకు ప్రతినిత్యం వచ్చేది ఇప్పుడు మూడు రోజులకు ఒక సారి రావడం జరుగుతుందనీ వార్డుల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త పేరుకు పోతుందనీ. ముఖ్యంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులకు వ్యాపించి ప్రజలు రోగాల బారిన పడతారు. దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ నిబాసిన్ పౌడర్ లాంటివి చల్లడం లేదని వీధి దీపాలు ఉన్న రాణి వాటిని సరి చేయడం లేదని కొత్తగా అవసరమైన ప్లేస్ లో ఏర్పాటు చేయాలని కోరినారు. గత ప్రభుత్వంలో వేసిన సీసీ రోడ్డుపైన మంజూరైనప్పటి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని వర్షం కాలం కారణంగా జారీ పడుతున్నారని స్కూలుకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు పడరాని పాటుపడుతున్నారని వినతి ద్వారా వివరించారు. తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఎంట్రన్స్ లో గతంలో డివైడర్ పక్కన రోడ్డు పనులు జరిగినప్పుడు రోడ్డు గుంతల మయంగా మారితే కమిషనర్ దృష్టికి పట్టించుకోలేదని వెల్లడించారు. మరియు కౌన్సిలర్ సొంత నిధులు వెచ్చించి మట్టి ద్వారా రోల్లో మరమ్మతులు చేయడం జరిగిందని గత ప్రభుత్వంలో తూప్రాన్ రోడ్ నుంచి పడాలపల్లి వైపు మరలే వెంచర్ లో ఏర్పాటు చేసిన బటర్ఫ్లై లైట్లు వెలిగేటట్టు చేయ వలసిందిగా కోరుచున్నాము. ఇదీ ఒక వార్డు సమస్యయే కాదు ఇటువైపుగా వెళ్లే గ్రామాలు వట్టూరు, నాగులపల్లి వెళ్లే ప్రయాణికులు సైతం ఉంటారు దీన్ని దృష్ట్యా తక్షణమే ఏర్పాటు చేసిన లైట్లు ఆన్ చేయవలసిందిగా కోరడం జరిగింది. గత ప్రభుత్వంలో మంజూరైన ఓపెన్ జిమ్ ను పడాలపల్లి గ్రామానికి ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాం అలాగే చిన్నాచితగా సమస్యలు ఏమున్నా కమిషనర్ వెంటనే స్పందించి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పరచాలని విలీన గ్రామమైన 11వ వార్డు పడాలపల్లిన్ని అభివృద్ధి చేయాలని వార్డులోని ప్రజలు కౌన్సిలర్ ను కోరుతున్నాము అందులో భాగంగానే బుధ వారం వినతిపత్రం కమిషనర్ కు ఇవ్వడం జరిగింది. అప్పటికి పట్టించుకోకపోతే రాబోయే వారం రోజుల్లో అవసరమైతే కలెక్టర్ వద్దకు వెళ్లినా మా సమస్యలు పరిష్కరించు కునేందుకు వార్డు సభ్యులను కలసికట్టుగా పోరాడుతమని విన్నపాని వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ కమిషనర్ ఈ వినతి పత్రాన్ని నిర్లక్ష్య పరచి పడాలపల్లి విస్మరించినట్లయితే రాబోయే పరిణామాలకు బాధ్యత వహించాల్సిందిగా 11వ వార్డు కౌన్సిలర్, ప్రజలు వెల్లడించారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి.



అగ్రనేత ప్రతినిధి రామన్నపేట : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది స్థానిక ఎస్సై పి మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం తుమ్మలగూడెం గ్రామానికి చెందిన టి. శేఖర్ (55) తన వ్యవసాయ బావి దగ్గర పనులు ముగించుకొని టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై ఇంటికి వస్తుండగా భువనగిరి నుండి చిట్యాలకు వస్తున్న బుల్లెట్ వాహనం అతివేగంతో వచ్చి ఎదురుగా వస్తున్న శేఖర్ ను ఢీకొట్టగా రోడ్డుపై పడిపోయాడు . అక్కడ ఉన్నవారు గమనించి గాయపడిన శేఖర్ ను వెంటనే వాహనంలో కామినేని ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు చనిపోయాడని ఆయన తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి



అగ్రనేత ప్రతినిధి రామన్నపేట : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది స్థానిక ఎస్సై పి మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం తుమ్మలగూడెం గ్రామానికి చెందిన టి. శేఖర్ (55) తన వ్యవసాయ బావి దగ్గర పనులు ముగించుకొని టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై ఇంటికి వస్తుండగా భువనగిరి నుండి చిట్యాలకు వస్తున్న బుల్లెట్ వాహనం అతివేగంతో వచ్చి ఎదురుగా వస్తున్న శేఖర్ ను ఢీకొట్టగా రోడ్డుపై పడిపోయాడు . అక్కడ ఉన్నవారు గమనించి గాయపడిన శేఖర్ ను వెంటనే వాహనంలో కామినేని ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు చనిపోయాడని ఆయన తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# నవయుగ వైతాళికుడు దాశరథి నేటి యువతకు స్ఫూర్తి

దాశరథి సాహిత్యము నిరూపమానమైనది

సదాశివపేట అగ్రనేత న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో తెలుగు శా గోఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాహిత్య అకాడమీ మహాకవి దాశరథి సాహిత్య సమాలోచనను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ దాశరథి వ్యక్తిత-్వము, జీవితము, సాహిత్యాలను గురించి జమిలిగా ప్రసంగిస్తూ ఉద్యమ కవిగా, ప్రబోధ కవిగా, శృంగారకవిగా, దాశరథి లోని పలు పార్శ్వాలను స్పృశిస్తూ సభకు హాజరైన విద్యార్థుల మానసిక వికాసాన్ని దృష్టిలో ఉంచుకొని అద్భుతంగా ప్రసంగించడం జరిగిందని తెలిపినారు. నిజాం సర్కార్ ద్వారా శిక్షించబడి అనంతర కాలంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత మహాకవి దాశరథిని ఆస్థాన కవిగా చేసి ప్రభుత్వము గౌరవించిందని తెలిపినారు. అనంతరం తెలుగు సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి మాట్లాడుతూ దాశరథి శతజయంతిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు- కళాశాలలలో “దాశరథి జీవితము - సాహిత్యముపై సమాలోచనలను ఏర్పాటు చేస్తున్నామని



తెలిపినారు. ఈ సభలో ఆత్మీయ అతిథిగా డాక్టర్ నాలేశ్వరం శంకరం ప్రసంగిస్తూ ఆకాశవాణిలో తాను దాశరథి ఒక కార్యక్రమములో కలిసి పాల్గొనడం జరిగిందని తెలుపుతూ దాశరథి ఔన్నత్యాన్ని శ్లాఘించారు. తారా కళాశాల ప్రధానాచార్యులు తమ ప్రసంగములో దాశరథి గొప్పతనాన్ని తెలిపారు. ఇంకా ఈ సభలో అతిథులుగా డాక్టర్ మహంతయ్య ,డాక్టర్ జి శ్రీనివాసరావు, డాక్టర్ రచ్చ సుమతీదేవి, డాక్టర్ అరుణా బాయి, డాక్టర్ శ్రీనివాస్, రాపోలు సుదర్శన్, తిరుపాల్ తదితరులు ప్రసంగించారు. విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక సేవ చేసిన అయిత పరంజ్యోతి



చేగుంట,అగ్రనేత న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్: మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో, ప్రాథమిక బాలికల పాఠశాలలో, కోతుల బెడ ద ఎక్కువగా ఉన్నందు నా, కోతులు పాఠశాల ప్రాంగణంలోకి రాకుండా ,పాఠశాల చుట్టూ ఫెన్సింగ్ తీగను వేయడం జరిగింది. పాఠశాల చుట్టూ ఫెన్సింగ్ వేయడం వలన ,కోతుల బెడద తక్కువ అయిందని, ఈ కోతుల వలన చాలా ఇబ్బందులకు గురయ్యామనీ, ఈ ఫెన్సింగ్ వేయడానికి , సహకరించిన ,సామాజిక సేవకుడు అయిత పరంజ్యోతి కి ఎంపీపీ ఎస్ గర్ల్స్ ,ప్రధానోపాధ్యాయురాలు , విజయలత ,ధన్యవాదాలు అని తెలియజేశారు.

# ప్రజలు ప్రభుత్వానికి మధ్య వారధిగా అధికారులు పనిచేయాలి

# వైద ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: ప్రభుత్వ సంక్షేమ




ఫలాలు అట్టడుగు ప్రజలకు చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. 6 గ్యారంటీలో అమలులో సత్యం తగదు. అధికారులు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన క్యాంటీన్ ను రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిరా మహిళా శక్తి రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. అనంతరం కలెక్టరేట్లో జిల్లాలో ఆరు గ్యారెంటీ లా అమలు, వివిధ శాఖల పనితీరుపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లు శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల కాలం పూర్తయిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నాలుగు నెలలకి పార్లమెంట్ ఎన్నికలు రావడంతో అభివృద్ధి , సంక్షేమ పథకాల అమలులో కొంత జాప్యం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనింగ్, ఇరిగేషన్, ఎక్సైజ్, రెవిన్యూ, విద్యుత్ తదితర శాఖలకు సుపీరియల్ పవర్స్ ఇచ్చిందన్నారు.ఆయా శాఖలలో అక్రమాల కు తావు లేకుండా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా ప్రజలకు మేలు జరిగేలా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమ మైనింగ్ పై తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని అధికారులు బాద్యతగా వ్యవహరించాలని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, విద్యా, వైద్యం, సీజనల్ వ్యాధులు, త్రాగునీరు, రు-ణమాఫీ , నూతన రుణాల పంపిణీ, చేనేత కార్మికుల సమస్యలు , గృహ జ్యోతి పథకం ఆర్టిసి విద్యాశాఖ మున్సిపల్ ఎక్సైజ్ పంచాయతీరాజ్ మిషన్ భగీరథ దేవాదాయశాఖ వనమహోత్సవం , నిమ్జ్ భూసేకరణ పై సమీక్ష నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చి ఏడు మాసాలు అయ్యిందని, ఏడు మాసాల నుంచి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందించాలని, అధికారులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన వెంటనే ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీల అమలుకు అధికారులు ప్రతి నెల లేదా రెండు నెలలకోసారి సమీక్ష నిర్వహించుకుని ప్రభుత్వం నుంచి ప్రజలకు ఏమేమి అందిస్తున్నాం..ఇంకా ఏమేమి అందించాలని శాఖల వారీగా మినిట్స్ రాసుకుని అమలు చేయాలని సూచించారు. అంతే కాకుండా అక్రమ మైనింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని దాని కోసం జిల్లాలో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. అక్రమ మైనింగ్ తో పాటు ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పనితీరుపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమీక్షలో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా దేవాలయ భూములలో దేవాలయాల ఉపయోగపడే విధంగా అవసరమైన మొక్కలను పంపిణీ చేసి నాటించాలన్నారు దేవాదాయ శాఖకు చెందిన భూములు ఆక్రమణలకు కాకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని దేవాదాయ భూములను సర్వే జరిపి హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లే బాధ్యత అధికారుల ది అని ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అర్హులకు అన్ని ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు ముఖ్యమంత్రి ఆదేశాలు పాటించాలని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలోటీజీఐడీసీ చైర్మన్ నిర్మాలా జగ్గారెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎంపీలు రఘునందన్ రావు, సురేష్ షెట్కార్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మానిక్ రావు, సంజీవరెడ్డి, డీసీసీబీ అధ్యక్షుడు చిట్టి దేవేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co